సాక్షి
ఏలూరు
గురువారం । 2 । మే । 2024





ఉరిమే ఉత్సాహం.. అభిమానుల కేరింతలు





జగనన్నకు జేజేలు.. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటరు సమీపంలో సీఎం జగన్ ప్రచార సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

విజయం మనదే.. ఏలూరులో అశేష జనవాహినిని ఉద్దేశించి మాట్లాడుతున్న సీఎం జగన్

హేలాపురి.. అభిమానఝురి

- జననేతకు నీరా'జనం'
- మండుటెండలోనూ భారీగా వచ్చిన జనం
- ఫైర్‌స్టేషన్ సెంటరు సమీపంలో సీఎం జగన్ ప్రసంగం
- ఆళ్ల నాని, కారుమూరి సునీల్‌ను ఆశీర్వదించండని పిలుపు
- జయహో జగన్.. అంటూ ప్రజల మద్దతు



మా నమ్మకం నువ్వే జగన్.. యువత ఉత్సాహం

ఏలూరు.. జనహోరు

కారుచీకట్లలో కాంతిరేఖలా.. వెలుగులు నింపే సూరీడై.. కదిలొచ్చిన జననేత కోసం.. ఏలూరు జనసంద్రాన్ని తలపించింది. మండుటెండలోనూ సంక్షేమ సారథికి నీరా'జనాలు' అర్పించింది. అవ్వాతాతలకు అండగా.. యువత భవిష్యత్తుకు భరోసాగా.. మహిళా సాధికారత లక్ష్యంగా.. అన్నదాతలకు తోడుగా.. పేదలకు మరింత మేలు చేసేలా.. ప్రజల ఆకాంక్షలు ఫలించేలా.. నేనున్నానంటూ ఎన్నికల ప్రచార సభకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అఖండ స్వాగతం పలికింది. ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగానికి ఆద్యంతం జనాలు జేజేలు పలికారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ ప్రణమిల్లారు.

● నా కష్టంలోనూ ఆళ్ల నాని నా చేయి వదల్లేదు



సీఎం జగన్ ఏలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్ల నానిని ప్రజలకు పరిచయం చేస్తూ.. నాని నా కష్టంలోనూ ఎప్పుడూ నా చేయి విడవలేదు, నాకు మంచి స్నేహితుడు, నానిలో మంచితనం ఉంది, ఆయనకి ఓట్లు వేసి గెలిపించండని కోరారు. ఈ క్రమంలో ఆళ్ల నాని ఉద్వేగానికి గురయ్యారు.

● నా తమ్ముడు కారుమూరి సునీల్

ఏలూరు ఎంపీ అభ్యర్థిగా కారుమూరి సునీల్‌కుమార్ పోటీ చేస్తున్నాడు. యువకుడు, ఉత్సాహవంతుడు, మంచి చేస్తాడని నమ్మకం నాకు ఉంది, చల్లని దీవెనలు ఆశీస్సులు నా తమ్ముడైన సునీల్‌పై ఉంచండి, సునీల్‌ను మంచి మెజార్టీతో గెలిపించండి అని సీఎం జగన్ కోరారు.



సాక్షి ప్రతినిధి,ఏలూరు: జయహో జగన్.. సీఎం.. సీఎం..నినాదాలతో ఏలూరు దద్దరిల్లింది. భగభగ లాడుతున్న ఎండ వేడిమిని కూడా లెక్కచేయకుండా అశేష జనవాహిని జననేతను చూసేందుకు తరలివచ్చింది. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పోటెత్తడం విశేషం. జనసందోహం నడుమ బుధవారం ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటరు సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. పేదలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికల సంగ్రామంలో చంద్రబాబు మోసాలకు గట్టిగా గుణపాఠం చెప్పడానికి మీరంతా సిద్ధమేనా అని సీఎం జగన్ ప్రశ్నించిన క్రమంలో సిద్ధం.. సిద్ధం అంటూ ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేశారు.

జనసంద్రంగా.. ఏలూరు నగరం జనసంద్రంగా మారింది. నగరంలోని 50 డివిజన్లు, ఏలూరు రూరల్ నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సభకు హాజరయ్యారు. మధ్యాహ్నం 3 గంటలకు సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసింది. వేదిక వద్ద జగన్ ప్రచార గీతాలకు అభిమానులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. సీఎం జగన్ ఏలూరు సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాల గ్రౌండ్స్‌కు హెలికాప్టర్‌లో వచ్చారు. అక్కడి నుంచి కాన్వాయ్‌లో సాయంత్రం 4.40 గంటలకు మేమంతా సిద్ధం సభ బస్సు వద్దకు చేరుకున్నారు.

రెస్పాన్స్.. అదుర్స్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తుండగా ఆద్యంతం ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. సీఎం జగన్ తన ప్రసంగంలో ప్రజలను ప్రశ్నలు వేస్తుండగా వాటికి చేతులు ఊపుతూ సమాధానం చెబుతూ ఆయన్ను అనుకరించారు. చంద్రబాబుపై సీఎం జగన్ వేసిన పంచులకు వైఎస్సార్‌సీపీ కేడర్ నుంచి రెస్పాన్స్ అదిరింది. చంద్రబాబు హయాంలో మీకు పథకాలు ఏమైనా అందాయా అంటూ అడగ్గా చేతులు ఊపుతూ లేదంటూ సమాధానమిచ్చారు. ఆయన ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు ఆసక్తిగా వినడంతో పాటు చంద్రబాబుకు చురకలు వేయగా ఈలలు, నినాదాలతో మద్దతు తెలిపారు. సీఎం సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, దూలం నాగేశ్వరరావు, మేకా వెంకట ప్రతాప అప్పారావు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, గోరుముచ్చు గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అడుగడుగునా బ్రహ్మరథం

ఏలూరు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సీఎం జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సభ ముగిసిన అనంతరం ఆయన ప్రజలకు బస్సులో నుంచే అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సీఎం జగన్‌ను చూసేందుకు వేలాదిగా తరలివచ్చిన జనం బస్సును కదలకుండా ఆయన్ను చూసేందుకు ఎగబడ్డారు. వీడియోలు, ఫొటోలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు. సభావేదిక వద్ద నుంచి ఆయన బస్సు వెంట యువత, అభిమానులు పరుగులు తీస్తూ హెలీప్యాడ్ ప్రాంతం వరకు వెళ్లారు. ఇక నగరంలోని రోడ్ల వెంబడి సీఎం జగన్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపించారు. బారులు తీరి వీడియోలు తీసుకుంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

చంద్రబాబు, పవన్ మోసపు హామీలు నమ్మొద్దు

ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచించి సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమిలో ముగ్గురిది తలోదారి ఉంటుందని, వారు ఇచ్చే హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు. కూటమిలోని ముగ్గురిలో ఒక పార్టీ మేనిఫెస్టోతో తమకు సంబంధం లేదంటూ చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. పవన్‌కల్యాణ్ కేవలం డబ్బులు కోసమే రాజకీయాలు చేస్తున్నారే తప్ప, ప్రజల సంక్షేమం ఆయనకు పట్టదని విమర్శించారు. తాను యువకుడిని అని, మీలో ఒకడిని అని ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా అభివృద్ధికి తనకంటూ ప్రత్యేక ప్రణాళిక ఉందని స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కారుమూరి సునీల్ అభ్యర్థించారు.



సీఎం.. సీఎం.. జేజేలు పలుకుతూ..

రేపు నరసాపురంలో సీఎం జగన్ సభ



హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 3న నరసాపురంలో పర్యటించనున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. సీఎం పర్యటన అధికారికంగా ఖరారయ్యిందన్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని ప్రకాశం రోడ్డులో నిర్వహించే ఎన్నికల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని చెప్పారు. సీఎం పర్యటనకు సంబంధించి హెలీప్యాడ్ ప్రాంతాలను పోలీస్, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. పట్టణంలోని టేలర్ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలోని లేఅవుట్ ప్రాంతాలను పరిశీలించారు. సీఎం హెలికాప్టర్‌లో హెలీప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి కారులో బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారన్నారు. సభ అనంతరం ఉదయం 10.30 గంటలకు హెలీకాప్టర్‌పై తిరుగు ప్రయాణమవుతారని చీఫ్ విప్ ముదునూరి వివరించారు.



ఓ అక్క ఆనందం.. ఈల వేస్తూ..



బారులు తీరిన అభిమానం.. సీఎం జగన్ రాక కోసం ఎదురుచూస్తున్న అభిమానులు

క్లుప్తంగా

మాదిగల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి


మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కంబాల ప్రదీప్

ఆగిరిపల్లి: మాదిగల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కంబాల ప్రదీప్ అన్నారు. బుధవారం ఆగిరిపల్లిలో ఆయన మాట్లాడుతూ మాదిగ జాతికి మేలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. మాదిగల కుటుంబంలోని పిల్లల ఉన్నత చదువులు కోసం విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చి ఉచితంగా విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్ తన క్యాబినెట్లో ఇద్దరు మాదిగలకు మంత్రి పదవులు ఇచ్చి గౌరవించారని గుర్తు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుని వంచించాడని అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కూటమిగా మారి మాయమాటలు చెబుతున్నాయని, మాదిగలంతా వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. నూజివీడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.

హోం ఓటింగ్‌కు 914 దరఖాస్తులు

ఏలూరు (మెట్రో): జిల్లాలో హోం ఓటింగ్‌కు 914 దరఖాస్తులు అందాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 85 ఏళ్ల నిండిన ఓటర్లు 503 మంది, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగ ఓటర్లు 411 మంది ఉన్నారని తెలిపారు. వీరికి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఎన్నికల సిబ్బందితో కూడిన 55 బృందాలను కేటగిరీల వారీగా ఏర్పాటు చేశామని తెలిపారు. వీరు ఆయా రూట్లలో ఆయా నియోజకవర్గాల్లో ఈ నెల 3 నుంచి 7 వ తేదిలోగా రెండు విడతలుగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆ మేరకు ఆయా ఓటర్లకు ముందస్తుగా సమాచారం ఇవ్వనున్నామని, వారు ఆ రోజుల్లో కచ్చితంగా ఓటుహక్కు వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు.

దాడి ఘటనలో జనసేన నాయకులపై కేసు

పెదవేగి: జనసేన పార్టీకి చెందిన రెండు వర్గాల దాడి ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. కవ్వగుంటలో మంగళవారం జనసేన పార్టీకి చెందిన ఘంటసాల వెంకటలక్ష్మీ వర్గం.. కొత్తూరు ఆదిశేషు వర్గానికి చెందిన బొల్లా నాగేంద్ర, గొడవను ఆపేందుకు ప్రయత్నించిన మరో ఇద్దరి పై కర్రలతో, రాళ్లతో విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచారు. బుధవారం బొల్లా నాగేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘంటసాల వెంకటలక్ష్మీ, పసుపులేటి భార్గవ్, నాగరాజు, చందు మరికొంత మందిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుడు నాగేంద్రను జనసేన నాయకుడు ఆదిశేషు పరామర్శించారు.

ప్రచార పర్వం

ప్రచారం.. ముమ్మరం


భీమడోలు : చోట్లున్నపాడు ప్రచారంలో మాట్లాడుతున్న ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ


ద్వారకాతిరుమల : రామన్నగూడెంలో బైక్ ర్యాలీలో స్కూటీ నడుపుతున్న గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థిని తానేటి వనిత

జిల్లాలో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ప్రచారం ముమ్మరం సాగుతోంది. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనతో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని, సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ కొనసాగించాలని కోరుతూ అభ్యర్థులు ప్రచారం చేశారు. మహిళలు, రైతులు, కార్మికులు, వ్యాపారులను కలిసి మద్దతు కోరుతున్నారు. ఎన్డీయే కూటమి మేనిఫెస్టోను నమ్మవద్దని, గతంలో జనసేన మద్దతుతో గెలిచిన టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ఎన్నికల్లో ప్రకటించిన హామీలను అమలు చేయలేదని, ఇప్పుడు కూడా బూటకపు హామీలతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్నారని వివరిస్తున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్


పెదపాడు : వసంతవాడలో మహిళలతో మాట్లాడుతున్న దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ


కొయ్యలగూడెం : దిప్పకాయలపాడు గ్రామంలో ప్రచారంలో చిన్నారిని లాలిస్తున్న పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మి, ఎమ్మెల్యే బాలరాజు

వైఎస్సార్ సీపీలోకి ఊపందుకున్న వలసలు

నూజివీడు: వెంకటాద్రిపురానికి చెందిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు బుధవారం వైఎస్సార్‌సీపీ నేత చంటినాయన సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు కుందేటి సతీష్, మల్లయ్య, మూడుముంతల రాంబాబు, కన్నెపోటు రంగారావు, కన్నెపోటు నాగరాజు, అంగడాల సూర్యనారాయణ, అంగడాల రవిబాబు, కొలుసు చంద్రశేఖర్, కుందేటి శివనారాయణ ఉన్నారు. రామన్నగూడెంలోని ముద్దరబోయిన వర్గానికి చెందిన యాదవ సామాజిక వర్గం నాయకులు కంచర్ల రంగారావు, కంచర్ల ఏడుకొండలు, కంచర్ల సాయి, కంచర్ల చిన్నబాబు, కంచర్ల గోపాలకృష్ణ, కంచర్ల సత్యన్నారాయణ, కంచర్ల రాజశేఖర్, కంచర్ల బసవరాజు, మానికల శేషారావు, మానికల శ్రీనివాసరావు, డోలా చిన్ని చంటినాయన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ముసునూరులో యాదవ సామాజికవర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తలు చింత శివశంకరరావు, సోలా వడ్డీకాసులు, చింతా కాసులు, సోలా పంగిడయ్య, కొప్పుల శివకృష్ణ, గోగం కుటుంబరావు, చింతా రాఘవులు, చింతా వడ్డీ కాసులు, చింతా నాగేశులు చంటినాయన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి చంటినాయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావును, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌లను గెలిపించాలన్నారు. రేగుల గోపాలకృష్ణ, తులిమెల్లి సుబ్బారావు, గూండ్రు రంగారావు, కోరు అనిల్ పాల్గొన్నారు. వెంకటాయపాలెంలో టీడీపీ నుంచి 10 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు తనయుడు మేకా వేణుగోపాల అప్పారావు (చంటినాయన) సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి చంటినాయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ డోలా ప్రభాకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.


వాసుబాబు సమక్షంలో పార్టీలో చేరిన ఉంగుటూరు కాపు సంఘం నాయకులు


మంత్రి వనిత సమక్షంలో పార్టీలో చేరిన రామన్నగూడెం టీడీపీ మద్దతుదారులు


చంటినాయన సమక్షంలో చేరిన వెంకటాద్రిపురం టీడీపీ కార్యకర్తలు


చంటినాయన సమక్షంలో చేరిన రామన్నగూడెం ముద్దరబోయిన వర్గం నేతలు



చంటినాయన సమక్షంలో చేరిన ముసునూరు, వెంకటాయపాలెం టీడీపీ కార్యకర్తలు

హోం మంత్రి సమక్షంలో..

ద్వారకాతిరుమల: రాష్ట్ర హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని తానేటి వనిత ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్ సీపీలోకి మండలంలోని రామన్నగూడెం, దేవినేనివారిగూడెం గ్రామాల నుంచి టీడీపీ మద్దతుదారులు వైఎస్సార్ సీపీలో చేరారు. పది కుటుంబాలకు పైగా వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా పెండ్లి చినబాబు, కొత్తపల్లి గంగాధరరావు, మదిన రవికుమార్, మదిన గంగారత్నం, జమ్మి రాంబాబు, కొప్పిశెట్టి యామిని, పెచ్చెట్టి నాగవర, కోలా నాగ ఆంజనేయులు తదితరులకు మంత్రి వనిత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, వైస్ ఎంపీపీ యలమర్తి దుర్గాదేవి, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, స్థానిక సొసైటీ ఛైర్‌పర్సన్ చెరుకూరి ప్రసాదరావు, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, బొండాడ వెంకన్నబాబు, ఆచంట బన్ను తదితరులున్నారు.

ఉంగుటూరు నుంచి కాపు నాయకులు

ఉంగుటూరు: ఉంగుటూరుకు చెందిన కాపు సంఘం నాయకులు బుధవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి కండువాలు కప్పి వాసుబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రంగు సరనాగేశ్వరరావు, రంగు వెంకటేశ్వరరావు, సూరత్తుల శ్రీను, సూరత్తుల రమేష్, అంబటి నరసింహమూర్తి వైఎస్సార్ సీపీలో చేరినవారిలో ఉన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కాళ్ల శివాజీ, రంగు వెంకటేశ్వరరావు, కాళ్ల అస్సియ్య, గుండుమోలు తాతారావు, దూసనపూడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

జీలుగుమిల్లి ఏటీడబ్ల్యూఓ కృష్ణమోహన్ సస్పెన్షన్

బుట్టాయగూడెం (జీలుగుమిల్లి): జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ ఏటీడబ్ల్యూఓగా పనిచేస్తున్న కృష్ణమోహన్‌ను సస్పెండ్ చేసినట్లు కేఆర్ పురం ఐటీడీఏ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ పీవీఎస్ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న జి.జనార్దనరావుకు జీలుగుమిల్లి ఏటీడబ్ల్యూఓగా నియమిస్తూ అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు చెప్పారు.

పోక్సో, కిడ్నాప్ కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: బాలికను వేధిస్తూ, కిడ్నాప్ చేసిన ఘటనపై యువకుడిపై పోక్సో, కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జ్యోతిబాస్ బుధవారం చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం జంగారెడ్డిగూడెంకు చెందిన 15 సంవత్సరాల బాలిక 7వ తరగతి వరకు చదివి ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటోంది. జంగారెడ్డిగూడెంకు చెందిన 21 ఏళ్ల యువకుడు కామంచి కోటేశ్వరరావు అలియాస్ కోటి బాలికను ప్రేమిస్తున్నానను, పెళ్లి చేసుకుంటానని గత కొంతకాలంగా వేధిస్తుడు. పెళ్లికి ఒప్పుకోకపోతే ఇంట్లో వారిని చంపేస్తానని, నిన్ను ఎత్తుకుపోతానని బెదిరించాడు. ఈ క్రమంలో గత నెల 29న బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికను పెళ్లి చేసుకుందాం అంటూ బలవంతంగా ఇంటి నుంచి బయటకు తీసుకువెళ్లాడు. విషయం తెలుసుకున్న బాలిక సోదరుడు బాలిక కోసం గాలిస్తుండగా, పట్టణంలో టిడ్కో ఇళ్ల సమీపంలో బాలిక సోదరుడుని చూసి యువకుడు పారిపోయాడు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భార్యను కడతేర్చిన భర్త

కుటుంబ కలహాల నేపథ్యంలో కత్తిపీటతో నరికి హత్య


హత్యకు గురైన ఝాన్సీ

జంగారెడ్డిగూడెం రూరల్: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ భర్త చేతిలో దారుణహత్యకు గురైంది. కత్తిపీటతో నరకడంతో ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచింది. వివరాలిలా ఉన్నాయి. బుట్టాయిగూడెంకు చెందిన బొబ్బర వంశీ, జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురానికి చెందిన ఝాన్సీ (38) 20 ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి రుషి, చెర్రి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వంశీ తాపీ పని చేస్తుండగా, ఝాన్సీ పట్టణంలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో టైలర్‌గా పనిచేస్తోంది. కొంత కాలంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. వంశీ చెడు వ్యసనాలకు లోనై తరచూ భార్యతో గొడవలు పడుతున్నాడు. ఈ గొడవల వల్ల వారం రోజులుగా ఝాన్సీ ఆస్పత్రికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటోంది. బుధవారం ఇంట్లో ఉన్న తన ఇద్దరు పిల్లలకు వంశీ ఫోన్ ఇచ్చి బయటకు వెళ్లి ఆడుకోమని చెప్పి పంపించేశాడు. తరువాత భార్య ఝాన్సీ పీకపై కత్తితో నరికి హత్య చేశాడు. అనంతరం వంశీ ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి పరారయ్యాడు. చుట్టుపక్కల వారు వంశీ ఇంటి వద్ద అలికిడి లేకపోవడంతో అనుమానం వచ్చి ఝాన్సీ సోదరుడు శోభన్‌బాబుకి సమాచారం ఇచ్చారు. ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించి తలుపులు పగులగొట్టి ఇంటిలోకి వెళ్లి చూడగా రక్తపు మడుగుల్లో ఝాన్సీ ఉండటాన్ని గమనించారు. తల్లి మృతదేహాన్ని చూసిన ఇద్దరు కుమారులు కన్నీంటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న జంగారెడ్డిగూడెం ఎస్సై జ్యోతి బాస్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. వంశీ చెడువ్యసనాలకు లోనవడంతో పాటు, అప్పులు ఎక్కువయ్యాయని బంధువులు చెబుతున్నారు. ఇటీవల నిర్మించుకున్న ఇంటిని అమ్మి వేస్తానని వంశీ అనడం, భార్య ఝాన్సీ వద్దనడంతో కొంత కాలంగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఎస్సై జ్యోతిబాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలవరం నిర్మాణం, పరిహారం బాధ్యత కేంద్రానిదే

ఏలూరు (టూటౌన్): పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల పునరావాసం, పరిహారం బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అని సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విభజన చట్టం మేరకు పోలవరం జాతీయ ప్రాజెక్టు కనుక దాని నిర్మాణ బాధ్యత సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ నిర్వాసితుల పునరావాసం పరిహారం నిమిత్తం రాష్ట్ర ప్రజలపై సెస్సు విధిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిపాదించడం గర్హనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి చట్ట ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకోవాల్సింది పోయి వారికి సాష్టాంగపడటం దారుణమని విమర్శించారు. గత పదేళ్లుగా నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వాలు పూర్తిగా వదిలేశాయన్నారు. నిర్వాసితులకు పూర్తి స్థాయి పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాకే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సర్వస్వాన్ని పోలవరం ప్రాజెక్టుకు త్యాగం చేస్తున్న నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని బిచ్చమెత్తి సేకరిస్తామని పవన్ కల్యాణ్ చెప్పడం సిగ్గుచేటు అన్నారు. పోలవరం నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ చట్టం ప్రకారం అలన్ని సౌకర్యాలతో పునరావాసం కల్పించాకే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని రవి కోరారు.

కొడుకు చేతిలో తల్లి హతం



ఏలూరు టౌన్: చెడు వ్యసనాలకు బానిసైన ఓ కొడుకు దాష్టికానికి ఓ తల్లి బలైంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు వన్‌టౌన్ దొంగల మండపం ప్రాంతంలో యాదవుల సందులో డొక్కా కృష్ణవేణి (62) తన కుమారుడు హరికృష్ణతో జీవిస్తోంది. భర్త వీరన్న చనిపోగా, అమె ముగ్గురు కుమార్తెలకు వివాహం చేసి పంపించింది. కొడుకు హరికృష్ణతో కలిసి సొంతింటిలోనే నివాసం ఉంటోంది. ఈ నేపథ్యంలో మే ఒకటో తేదీన కృష్ణవేణికి పెన్షన్ సొమ్ము రావటంతో ఆ డబ్బులు ఇవ్వాలంటూ ఆమెను కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. గోడకు తలను కొట్టటంతోనే కృష్ణవేణి చనిపోయిందని చెప్పారు. ఏలూరు వన్‌టౌన్ సీఐ రాజశేఖర్, ఎస్ఐ ఎన్.లక్ష్మణబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

క్షతగాత్రుడిని ఆదుకున్న ఎమ్మెల్యే కొఠారు

పెదపాడు: ట్రాక్టరు ప్రమాదంలో ఓ బాలుడు తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. వివరాలు ప్రకారం.. రాజుపేట గ్రామం వైపు నుంచి వస్తున్న ట్రాక్టరు మరలా వెనక్కి వేళ్లే క్రమంలో టర్నింగ్ తీసుకుంటుండగా అదుపు తప్పి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న చెరువులో పడింది. దీంతో ట్రాక్టరుపై ఉన్న బాలుడు చెరువులో పడటంతో అస్వస్థతకు గురయ్యాడు. సమీప ప్రాంతంలో ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విషయాన్ని తెలుసుకుని వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని తన కారులో వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం మంగళగిరి సమీపంలోని మణిపాల్ ఆసుపత్రికి తరలించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం.. ఐదుగురి అరెస్టు


మద్యం సీసాలు, నిందితులతో ఎస్ఈబీ అధికారులు

చింతలపూడి: చింతలపూడి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించారు. లింగపాలెం మండలం రంగాపురం, చింతలపూడి మండలం అల్లిపల్లి, ఊటసముద్రం, టి.నరసాపురం మండలం వెలగపాడు, బొర్రంపాలెం గ్రామాల్లో దాడులు నిర్వహించి ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. ఎస్ఈబీ ఇనెస్పెక్టర్ డీఎస్‌వీవీ ప్రసాద్ మాట్లాడుతూ రంగాపురంలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి 116 మద్యం బాటిళ్లు, అల్లిపల్లి చెక్‌పోస్టు వద్ద ఎన్‌డీపీ మద్యం కలిగి ఉన్న మహిళను అరెస్టు చేసి, అమె వద్ద నుంచి 14 మద్యం సీసాలు, ఊటసముద్రంలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 137 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా వెలగపాడు గ్రామంలో దాడులు నిర్వహించి 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఇంటిలిజెన్స్ ఇన్‌స్పెక్టర్ ఏలరు అరుణమ్మ, డీటీఎఫ్ ఏలూరు సిబ్బంది, ఎస్సై మురళీధర్, చింతలపూడి ఎస్సై పి.లక్ష్మణరావు, ఆర్.మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో మునిగి బాలుడి మృతి


బాలుడి మృతదేహాన్ని బయటకు తీస్తున్న దృశ్యం

ఇరగవరం: తామర పువ్వుల కోసం చెరువులోకి దిగిన ఓ బాలుడు నీటిలో మునిగి మృతి చెందాడు. ఎస్సై డి.ఆదినారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గోటేరు గ్రామానికి చెందిన రెడ్డిమిల్లి ప్రసాద్, నిర్మల దంపతుల కుమారుడు రెడ్డిమిల్లి రక్షిత రాజు (9), అతని స్నేహితుడు మురాల మహేంద్ర బుధవారం ఉదయం ఇంటి ఆడుకునేందుకు, తామర పువ్వుల కోసం ఇరగవరం పంచాయతీ వద్ద ఉన్న ఊర చెరువు వద్దకు వెళ్లారు. అక్కడ ఆడుకుంటూ చెరువులో ఉన్న తామర పువ్వులు కోయడానికి చెరువులోకి దిగారు. తామర పువ్వులు కోస్తూ పక్కనే ఉన్న బాల్ తీసుకోవడానికి ఇంకా ముందుకు వెళ్లగా రక్షిత రాజు లోతులోకి వెళ్లి మునిగిపోతుండగా, అది గమనించిన మురాల మహేంద్ర అతన్ని రక్షించే ప్రయత్నం చేశాడు. అయితే మహేంద్ర కూడా మునిగిపోతూ కేకలు వేయగా స్థానికులు స్పందించి పొడవుగా ఉన్న కర్ర వారికి అందించగా మహేంద్ర అది పట్టుకుని బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాడు. కర్ర అందుకోలేక రక్షిత రాజు నీట మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు రాజు మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తణుకు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మానవత్వం చాటిన మంత్రి కారుమూరి

బాలుడి మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మంత్రి కారుమూరి ఘటన స్థలానికి చేరుకుని అధికారులను అప్రమత్తం చేసి చెరువులో బాలుడి మృతదేహం వెలికితీసే వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. బాలుడి మృతికి సంతాపం తెలిపారు.

1,50,731 టన్నుల ధాన్యం కొనుగోలు

ఏలూరు (మెట్రో): ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు 11,285 మంది రైతుల నుంచి రూ.291.42 కోట్ల విలువైన 1,50,731 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసీ బి.లావణ్యవేణి బుధవారం చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నంబర్లు 08812-230448, 77020 03584 ఫోన్ చేసి రైతులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

జగన్ అంటే నమ్మకం

సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందించిన నాయకుడు నువ్వే మా జగనన్న. మళ్లీ నువ్వే సీఎంగా రావాలి. మా బతుకులు మరింత బాగుపడాలి. నువ్వు చెప్పావంటే చేస్తావు. అమలు చేయని హామీలను చంద్రబాబు ఎన్ని ఇచ్చినా ఏం ప్రయోజనం. మాకు జగనన్నే కావాలి. పేదల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి మళ్లీ జగనే సీఎంగా రావాలి అంటూ ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు విచ్చేసిన పలువురు జగన్‌పై తమ అభిమానాన్ని తెలియజేశారు.

– ఏలూరు (టూటౌన్)/ఏలూరు రూరల్



ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో సీఎం జగన్ సభకు హాజరైన జనం

జగనన్న వెంటే మహిళా లోకం



మహిళల ఆర్థికాభివృద్ధికి జగనన్న ఎంతో కృషి చేశారు. అమ్మ ఒడి, చేయూత, ఆసరా, ఈబీసీ, కాపు నేస్తం, స్త్రీ నిధి రుణాలు, వ్యాపారాలకు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహకారంతో మహిళలను శక్తిమంతులను చేశారు. మహిళా లోకం సీఎం వై.ఎస్. జగనన్న వెంటే ఉంటుంది.

ఎం.ఝాన్సీ, డ్వాక్రా సభ్యురాలు, ఏలూరు

దళారీ వ్యవస్థను రూపుమాపారు



దళారీ వ్యవస్థను రూపుమాపి అర్హుల బ్యాంకు ఖ్యాతాలకే నేరుగా సంక్షేమ లబ్ధి అందించిన వ్యక్తి వైఎస్ జగన్. అర్హత ఉంటే చాలు పథకం పట్టు అన్నట్లుగా వలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా పథకాలను ఇంటి ముంగిటకు తెచ్చిన గొప్ప సీఎం వైఎస్ జగన్.

– దెక్కత జయరామిరెడ్డి, ఏలూరు

ఇంతటి సంక్షేమాన్ని చూడలేదు



నాకు ఊహ తెలిసిన తర్వాత ఇంత అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్నడూ చూడలేదు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేదల పాలిట దేవుడు సీఎం వైఎస్ జగనన్న. మళ్లీ ఆయన్ను సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది.

– దాకారపు తంబి, వెంకటాపురం, ఏలూరు

నూర్ బాషాలకు ప్రాధాన్యత



రాష్ట్రంలో నూర్ బాషాలకు ప్రాధాన్యత ఇచ్చిన మహానాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. కనీస గుర్తింపు లేని మాకు నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో స్థానం కల్పించారు.

– షేక్ బాజీ, జిల్లా కన్వీనర్, నూర్ బాషా దూదేకుల ముస్లిం సంఘం, 29వ డివిజన్, ఏలూరు

అర్హత ఉంటే చాలు..



గత పాలకులకు భిన్నంగా ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ఇంటికే అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే. గత ప్రభుత్వాలలో రేషన్ కార్డు కావాలన్నా నాయకుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది.

– సుగ్గు సూరిరెడ్డి, 15వ డివిజన్, ఏలూరు

అమ్మ ఒడితో భరోసా



అమ్మ ఒడి పథకం ద్వారా పిల్లల చదువుకు భరోసా కల్పించిన మా అన్న వైఎస్ జగన్. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహకారం అందించారు. చెప్పిన విధంగా పిల్లల చదువుకు పూర్తి స్థాయి బాధ్యత తీసుకున్న గొప్ప మనసున్న వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మాత్రమే.

– కె.పద్మ, వెంకటాపురం, ఏలూరు

బలహీనవర్గాలను ఆదరించారు



గత పాలకులు మమ్మల్ని చూస్తేనే అవహేళనగా మాట్లాడేవారు. సీఎం వైఎస్ జగన్ మాత్రమే మమ్మల్ని ఆదరించారు. ఆయన రుణం ఎన్నటికీ తీర్చుకోలేం. అట్టడుగున గుర్తింపు లేకుండా ఉన్న మాకు అన్ని విధాలుగా మేలు చేసిన జగనే మళ్లీ సీఎంగా రావాలి.

– కింజంగి రాజు, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు, 31వ డివిజన్, ఏలూరు

జగన్ వెంటే కొల్లేరువాసులు



కొల్లేరు ప్రాంతాన్ని పరిరక్షించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్. ఆయన వచ్చిన నాటినుంచి మేము ఎంతో ప్రశాంతంగా జీవించగలిగాం. కొల్లేరు ప్రాంత సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే. అందుకే కొల్లేరు ప్రాంత వాసులమంతా జగన్ వెంటే నడుస్తాం.

– ముంగర తిమోతి, పైడి చింతపాడు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు

అసత్య ప్రచారం మానుకోవాలి

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

పెంటపాడు: రాష్ట్రంలో రైతన్నకు మంచిచేసే పనిలో జగనన్న ఉండగా, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు అసత్యప్రచారం ఏమాత్రం తగదని ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన పెంటపాడు మండలం అలంపురంలో ఎన్నికల ప్రచారం భాగంగా ప్రజలతో మాట్లాడారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న బాబు రైతులకు ఉపయోగపడే ఏ పథకం ప్రవేశపెట్టకపోగా వారిని దూషించారన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకొనేలా చంద్రబాబు రైతుల కష్టార్జితాన్ని దోచుకొన్నాడన్నారు. కాగా నేడు రైతు భరోసా, రైతులకు రుణాలు, కౌలు రైతుల చట్టం తదితర పథకాలను జగన్ అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు అసత్యప్రచారం చేస్తున్నారన్నారు. జగనన్న రైతులకు ఏ మేలు చేశారో రాష్ట్రంలోని ఏ రైతునడిగినా చెపుతారన్నారు. కేంద్రప్రభుత్వం రైతుల పరిష్కారం కోసం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొస్తే దానికి మద్దతు తెలపకుండా చంద్రబాబు జగన్‌పై అసత్యప్రచారం చేస్తున్నాడన్నారు. కాగా కూటమి మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్ తప్ప, బీజేపీ ప్రతినిధి పాల్గొనకపోవడం అందరికి తెలుసన్నారు. చంద్రబాబుపై బీజేపీకి నమ్మకం లేదన్న సంగతి దీనిని బట్టి తెలుస్తోందన్నారు. 2014లో కూడా బీజేపీతో జతకట్టి అధికారం పొంది ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలు నెరవేర్చలేదన్న సంగతికి బీజేపీకి తెలుసని, అందుకే ప్రధానమంత్రి మోడీకి కూడా చంద్రబాబు అంటే పూర్తి నమ్మకం కలగటం లేదన్నారు.

Format C-7

(For political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates. (As per the Commission's directions issued in pursuance of the Order dated13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : GENERAL ELECTIONS - 2024**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency- NARSAPURAM PARLIAMENTARY CONSTITUENCY
Name of the candidate - UMA BALA GUDURI

Sl. No		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	1) 498-A, 354-(a), 506 IPC 2) Domestic Violence Act.
	b. Case no.	1) CC No.1227/2021 2) DVC No. 86/2022
	c. Name of the Court	First Addl. Chief Metropolitan Magistrate Court Judge, Visakhapatnam.
	d. Whether charges have been framed or not (Yes/No)	YES
	e. Date of conviction, if any	NO
	f. Details of punishment undergone, if any	NO
	g. Any other information required to be given	Yes, Quash Writ Petition against CC.No. 1227/2021 is pending in the Writ Petition No. 8385/2023 on the file of orders/AP High Court Amaravathi.
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has done some remarkable work in the field of law in this constituencywhich made him extremely popular among common people. The candidate is known for this public service and is available for common people. Seeing his development-oriented image, the YSR Congress party has decided to field him from this seat.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	UMA BALA GUDURIis a fit candidate for MP FOR HOUSE OF THE PEOPLE. The Selected candidate is dynamic women and dedicated worker to the YSR Congress party and the case lodged against his politically motivated and false case is foisted against him and there will be a no adverse out come against the alleged the offence.

Sd/
LellaAppi Reddy
State General Secretary
YuvajanaSramikaRythu Congress Party

Format C-7

(For political parties to publish in the newspapers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates. (As per the Commission's directions issued in pursuance of the Order dated13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011)

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh LEGISLATIVE ASSEMBLY**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 64 - DENDULURU ASSEMBLY CONSTITUENCY
Name of the candidate - ABBAYA CHOWDARY KOTHARI

Sl. No		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	1. Sections 341, 323, 506, r/w 34 of IPC, 2. Sections 324, R/w 34 of IPC.
	b. Case no.	1. Cr. No.197/2018, 2. Cr. No.30/2024
	c. Name of the Court	Judicial First Class Magistrate, Allagadda
	d. Whether charges have been framed or not (Yes/No)	Under Investigation
	e. Date of conviction, if any	NO
	f. Details of punishment undergone, if any	NO
	g. Any other information required to be given	NO
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The candidate has an impeccable record in his constituency in serving he poor and serving the society at large, the candidate has been involved in various activities benefiting the society.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The cases registered against the contesting candidate are political motivated cases, where even charges have not been framed

Name of Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY
***Name of the Election : Andhra Pradesh Legislative Assembly**
Name of State/ UT : ANDHRA PRADESH
Name of the Constituency - 57 - PALAKOLU ASSEMBLY CONSTITUENCY
Name of the candidate - GUDALA SRIHARI GOPALA RAO

Sl. No.		
1.	Criminal antecedents	
	a. Nature of the offences	Alleged offense Under section 9(1) of A.P.G Act.
	b. Case no.	STC No.177 of 2021 in Crime No. 8 of 2021.
	c. Name of the Court	Special Judicial 2nd Class Magistrate Court, Bhimavaram.
	d. Whether charges have been framed or not (Yes/No)	NO
	e. Date of conviction, if any	Dt.13.08.2022.
	f. Details of punishment undergone, if any	Fine OF Rs. 300/-
	g. Any other information required to be given	AP Gaming Act.
2.	The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not more than 100 words)	The Candidate has done some remarkable work in Palacoleconstituency which made him extremely popular among common people. He has a record of participating in social service activities. The candidate is known for this public service and is available for all parts of constituency and people. As his past service he done to the people is impeccable.
3.	Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The other candidates if having no without criminal antecedents Could not be selected other than the candidate why because the candidate GUDALA SRIHARI GOPALA RAO Naiduis a fit candidate for MLA to the AP Legislative Assembly. The Selected candidate is young and dynamic and dedicated worker to the YSR Congress party and the case lodged against her is politically motivated and false case is foisted against her and there will be no adverse out come against the alleged the accused.

Sd/
LellaAppi Reddy
State General Secretary
YuvajanaSramikaRythu Congress Party